బైంసా : ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కుభీర్ : డోడర్న 3లో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీకి చెందిన గిరిజనులు

ముథోల్ : ఓటర్లకు పథకాలను వివరిస్తున్న నాయకులు

మరింత అభివృద్ధి చేస్తా

- ముథోల్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి విఠల్ రెడ్డి
- అడుగడుగునా ప్రజల బ్రహ్మరథం
- మంగళ హారతులతో స్వాగతం పలికిన మహిళలు
- ఊరూరా నేతల ప్రచారం

లోకేశ్వరం, నవంబర్, 14: ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ముథోల్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే విఠల్ రెడ్డి పేర్కొన్నారు. కనకాపూర్, అబ్దుల్లాపూర్, జోహర్‌పూర్, వట్టోలి, అర్లి గొడిసెరా, ధర్మోరా, పంచగుడి గ్రామాల్లో ఆయన గడపగడపకూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్య మంత్రి కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత పెన్షన్లను దశల వారీగా రూ. 5 వేల వరకు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ప్రజలు అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని పేర్కొన్నారు. జడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్, రమాదేవి, కిరణ్ కొమ్రేవార్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ కరిపే శ్యాంసుందర్, సింగిల్ విండో చైర్మన్ రత్నాకర్ రావు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు భుజంగ్ రావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విఠల్‌రెడ్డిని గెలిపించాలి..

బైంసా, నవంబర్ 14 : రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ముథోల్ ఎమ్మెల్యే అభ్యర్థి విఠల్ రెడ్డిని ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించాలని పట్టణ అధ్యక్షుడు ఫారూఖ్ హైమద్ పేర్కొన్నారు. మంగళవారం బైంసాలోని 15వ వార్డులో బీఆర్ ఎస్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీల మాటలను నమ్మద్దన్నారు. సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓటు వేయాలని సూచించారు. ఇందులో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఆసిఫ్, సీనియర్ నాయకులు మురళీగౌడ్, విలాస్ గాదే వార్, ప్రసన్నజిత్ ఆగ్రే, తదితరులు ఉన్నారు.

లింగా, టాక్లిలో..

బైంసాటౌన్, నవంబర్ 14 : లింగా, టాక్లి గ్రామాల్లో మంగళవారం బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముథోల్ బీఆర్ఎస్ అభ్యర్థి విఠల్ రెడ్డిని గెలిపించాలని కోరారు. మాజీ జడ్పీటీసీ సూర్యం రెడ్డి, లింగా సర్పంచ్ దుప్పె గణేశ్, టాక్లి సర్పంచ్ స్వాతి సంజీవ్, పీఏసీఎస్ చైర్మన్ దేవేందర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ సాయినాథ్, సర్పంచ్‌లు సతీశ్, బొబ్బిలి శ్రీనివాస్ ముత్యం, శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ మాణిక్, బీఆర్ఎస్ నాయకులు సాహెబ్ రావు, రాందాస్, అనిల్, రాంకుమార్, రాజేందర్, అమేంధర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, గజ్జా రాం, కోఆప్షన్ సభ్యుడు గజానంద్, మధుసూదన్ రెడ్డి, ముత్యం రెడ్డి, పోతన్న పాల్గొన్నారు.

కుభీర్‌లో..

కుభీర్, నవంబర్ 14 : కుభీర్‌లోని పలు కాలనీల్లో మైనార్టీ నాయకుడు రవూఫ్, ఇక్రముద్దీన్ అధ్వర్యంలో ముస్లింలు, దళిత నాయకులు సందీప్ దుగ్గే, ఎస్టీ నాయకుడు సాయినాథ్ తదితరులు ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి విఠల్‌రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పార్డి (బీ) గ్రామంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తూము రాజేశ్వర్ ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ తుకారాం, లక్ష్మణ్, మిలింద్, ఎకీన్, బాబు, శేరి సురేశ్ ప్రచారం చేపట్టారు. గ్రామంలో ఓటర్లతో కలిసి నినాదాలు చేశారు. డోడర్న(3) గిరిజన తండా నుంచి 50 మంది బీజేపీ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు మంగళవారం మాజీ జడ్పీటీసీ శంకర్ చౌహాన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామానికి చెందిన జాదవ్ యాద్‌రావు, కవిత, జాదవ్ లాలు, మోనికా, రాథోడ్ వసంత్, అనుషాబాయి, రాథోడ్ కాంత్‌రావు, నీలాబాయి, రాథోడ్ సంతోష్, అంజునీబాయి, అనుప్ కవితాబాయి, రాథోడ్ దుర్గాదాస్, ఆర్ మనోజ్, రాజులతో పాటు పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా సంజయ్ చౌహాన్, సుధాం, నాయకులు ఉన్నారు.

కుంటాల : అంబకంటిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ముథోల్‌లో..

ముథోల్, నవంబర్ 14 : ముథోల్‌లో మంగళవారం బీఆర్ఎస్ అధ్యక్షులు అప్రోజ్ ఖాన్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిందని పేర్కొన్నారు. విఠల్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. మాజీ ఎంపీటీసీ పోతన్న యాదవ్, మాజీ సర్పంచ్ అనిల్, మాజీ మండల ఉపాధ్యక్షుడు ఎజాజొద్దీన్, నాయకులు బాబు, విశ్వంబర్, కేర్బా నాయకులు పాల్గొన్నారు.

కుంటాలలో..

కుంటాల, నవంబర్ 14 : మండలంలోని అంబకంటి గ్రామంలో మంగళవారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేపట్టారు. గడపగడపకూ మ్యానిఫెస్టోను అందించారు. బీఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధిని కార్యక్రమాలను గ్రామ సర్పంచ్ ప్రవీణ్ ఆధ్వర్యంలో ప్రజలకు వివరించారు. మరోసారి ముథోల్ ఎమ్మెల్యేగా విఠల్ రెడ్డిని గెలిపించాలని కోరారు. పార్టీ మండల కన్వీనర్ పడకంటి దత్తు, జడ్పీటీసీ కొత్తపల్లి గంగామణి బుచ్చన్న, గ్రామ సర్పంచ్ ముజిగే ప్రవీణ్, ఉప సర్పంచ్ రమేశ్, ఆత్మ మాజీ చైర్మన్ అశోక్ రెడ్డి, సోషల్ మీడియా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెంటవార్ దశరథ్, పార్టీ గ్రామ అధ్యక్షుడు ప్రసాద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గైని సాయి కుమార్, బీఆర్ఎస్వీ అధ్యక్షుడు ఒడ్నం అనిల్, పార్టీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్, దత్తు, నాయకులు బండి రమణా గౌడ్, సట్ల గజ్జారాం, హైమద్, డి. వెంకటేశ్, హైమద్ పాషా, దాసరి కిషన్, మధు, జుట్టు మహేందర్, పెద్దింటి పోశెట్టి, సదాశివ్ పటేల్, ఉమ్రి శ్రీధర్, శ్రీనివాస్ గౌడ్, పురుషోత్తం, సబ్బిడి రాకేశ్, గజేందర్, శివకుమార్, వంశీ ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

మండలంలో బీజేపీకి ఆదరణ కరువు

లింగాలో పది మంది జనం లేకున్నా స్పీచ్ ఇస్తున్న బీజేపీ అభ్యర్థి రామారావు పటేల్

బైంసాటౌన్, నవంబర్ 14 : ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఆయా పార్టీలు ప్రచారాన్ని ఉధృతం చేశాయి. నాయకులు గ్రామ స్థాయి కార్యకర్తలను నమ్ముకొని ఆయా గ్రామాల్లో బహిరంగ సమావేశాలు నిర్వహించి ఓట్లను అభ్యర్థిస్తున్నారు. పార్టీ మ్యానిఫెస్టో ఎలా ఉన్నా తాము అందుబాటులో ఉండి సేవచేస్తామని, అభివృద్ధి సంక్షేమ పథకాలు అందరికీ అందిస్తామని చెబుతున్నారు. తాజాగా మంగళవారం మండలంలోని లింగా గ్రామంలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి రామారావు పటేల్ కార్యకర్తలను నమ్ముకొని సమావేశం నిర్వహించారు. దానికి గ్రామస్తుల నుంచి ఎలాంటి స్పందన లభించలేదు. సమావేశానికి గంటముందుగానే ప్రచార రథాన్ని పంపి కళాకారులతో ప్రజలను సమీకరించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినప్పటికీ ప్రజలెవరూ రాలేదు. సమావేశానికి హాజరైన పటేల్ అక్కడ జనం లేకపోడంతో కారు దిగకుండానే వెనుదిరగాలనుకున్నారు. కానీ అతడి అనుచరులు పట్టుబడడంతో సమావేశానికి ఓ పదిమంది హాజరయ్యే వరకు కారులోనే కూర్చొని ఉన్నారు. అనంతరం రెండు నిమిషాల పాటు ఉపన్యాసం ఇచ్చి అక్కడి నుంచి నిరాశతో వెళ్లిపోయారు. ఇష్టం లేకున్నా బలవంతంగా సమావేశంలో కూర్చొబెట్టడం ఏంటని పలువురు చర్చించుకున్నారు.

పట్టుకున్న డబ్బుతో ఏఏస్పీ పోలీస్ సిబ్బంది

చెక్‌పోస్టు వద్ద రూ. 16 లక్షల పట్టివేత

తానూర్, నవంబర్, 14 : మండలంలోని బెల్‌తరోడ చెక్‌పోస్టు వద్ద ఏఏస్పీ కాంతిలాల్ పాటిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాహన తనిఖీలో రూ. 16 లక్షలు పట్టుకున్నట్లు ఎస్ఐ లోకం సందీప్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి.. మహారాష్ట్ర నుంచి హైదరాబాద్ వెళ్లున్న క్రెటా వాహనాన్ని తనిఖీ చేయగా రూ 16 లక్షలు లభ్యమయ్యాయి. సంబంధించిన ఆధారాలు లేకపోవడంతో డబ్బును స్వాధీనం చేసుకొని గ్రీవెన్స్ సెల్‌కు అప్పగించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

బైంసాలో రూ. లక్ష పట్టివేత

బైంసా, నవంబర్, 14 : బైంసాలోని సాక్షి లాడ్జి సమీపంలో తనిఖీలు నిర్వహిస్తుండగా బిద్రెల్లి గ్రామానికి చెందిన భూమన్న నుంచి రూ. లక్ష పట్టుకొని సీజ్ చేసినట్లు పట్టణ సీఐ ఎల్ శీను తెలిపారు. తనిఖీలు నిర్వహిస్తుండగా ఎలాంటి ఆధారాలు లేని రూ. లక్ష లభ్యం కావడంతో సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈయన వెంట ఎస్ఐలు, తదితరులు ఉన్నారు.

బైంసా : నగదును పట్టుకున్న పోలీసులు

సదర్ కార్యక్రమం

బర్రెతో విన్యాసం చేయిస్తున్న రైతు

బైంసా, నవంబర్ 14 : బైంసాలోని సార్వజనిక్ గౌళి ఆధ్వర్యంలో మంగళవారం సదర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పురాణబజార్, కిసాన్‌గల్లీ, భట్టి గల్లీ నుంచి బర్రెలను తీసుకొచ్చి ఊరేగింపు చేపట్టారు. సదానంద్ యాదవ్, ద్వారకేశ్ యాదవ్, మున్నా యాదవ్, లఖన్ యాదవ్, దుర్గేశ్ యాదవ్ ఉన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

బైంసా, నవంబర్ 14 : బైంసాలోని గౌతమి, వేదం, సర్వేశ్వర, వాసవి, ఆల్ఫోర్స్ పాఠశాలల్లో మంగళవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పిల్లలు ఆట, పాటలతో సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.